క్లుప్తంగా

కరవది పీహెచ్‌సీని సందర్శించిన ఎంపీపీ


మల్లికార్జునరెడ్డి

ఒంగోలు రూరల్: అందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని కరవది పీహెచ్‌సీని సోమవారం ఆయన సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ సుందర్‌ప్రసాద్, హెచ్‌ఈవో కృష్ణారెడ్డి, స్టాఫ్ నర్సులు, సిబ్బందితో మాట్లాడారు. పేద, ధనిక భేదం లేకుండా అందరికీ కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. సిబ్బంది కోరిక మేరకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేజర్ల రోడ్డులో నుంచి పీహెచ్‌సీ వరకు మెటల్‌రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. సమావేశాలకు ఆస్పత్రి ఆవరణలో రేకుల షెడ్డు నిర్మిస్తామన్నారు. ఆస్పత్రిలోని సందర్శకుల రికార్డు, హాజరు పట్టీ, వివిధ పరీక్షలు చేస్తున్న ల్యాబ్, ఓపీ విభాగాన్ని పరిశీలించారు.

ఆప్కాస్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఒంగోలు టౌన్: నగరపాలక సంస్థలో తొలగించిన ఆప్కాస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మున్సిపల్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఐదో డివిజన్ గేట్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఆప్కాస్ కార్మికుల ఆగిన వేతనాలను చెల్లించాలని, పీఎఫ్ రికార్డు, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కే సామ్రాజ్యం, పి.కల్పన, ఏసమ్మ హిమాంజలి, ఆర్.రాములు, రత్నకుమారి, తంగిరాల మహేష్, కొర్నిపాటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అంత్యక్రియలకు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న సర్దార్‌బాషా

ఒంగోలు అర్బన్: నిరుపేద వృద్ధుడి అంత్యక్రియలకు అతని కుటుంబ సభ్యులకు సూర్యశ్రీ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌బాషా సోమవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. రంగారాయుడు చెరువు ఎదురుగా ఉన్న పబ్లిక్ టాయిలెట్ల వద్ద నివసిస్తున్న వృద్ధుడు గోరంట్ల వెంకయ్య అనారోగ్యంతో మరణించాడు. అతని భార్య సునీత పది రోజుల క్రితం మూత్రపిండాల వ్యాధితో మరణించింది. కుమార్తె జ్యోతి ట్రస్టును ఆశ్రయించడంతో నరేంద్రన్ సహకారంతో సాయం అందజేశారు.


బాణసంచా కాలుస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి


దీపావళి జరుపుకుంటున్న శిద్దా కుటుంబం

ఘనంగా దీపావళి సంబరాలు

ఒంగోలు: దీపావళి సంబరాలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సైతం ఆనందంగా వేడుకలు చేసుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి చెన్నైలోని తన నివాసంలో సతీమణి, కుటుంబ సభ్యులు, మిత్రులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి దీపావళి జరుపుకున్నారు. ఒంగోలులోని లాయరుపేటలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు, ఆయన కుమారుడు, టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్‌కుమార్‌లు కుటుంబ సభ్యులతో కలిసి వైభవంగా పండుగ జరుపుకున్నారు. దీపావళి పండుగ ప్రతి ఇంటా అష్టైశ్వర్యాలు కలుగజేయాలని, ప్రతి ఇంటా కాంతులు విరజిమ్మాలని ఎంపీ మాగుంట, మాజీ మంత్రి శిద్దా ఆకాంక్షించారు.

కొత్తపట్నం: దీపావళి పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పలువురు తమ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలకు ప్రతీకగా దీపావళి చేసుకున్నారు. మండలంలోని కొత్తపట్నం, అల్లూరు, ఈతముక్కల, మడనూరు, కె.పల్లెపాలెం, రాజుపాలెం, మోటుమాల, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, పాదర్తి, రంగాయపాలెం, గమళ్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం, సంకువారిగుంట గ్రామాల్లో దీపావళి వేడుకలు వైభవంగా జరిగాయి. ఎవరికివారు ఇంటిముందు టపాసులు పేల్చారు. ఆదివారంతో పాటు సోమవారం కూడా దీపావళి వేడుకలు జరుపుకున్నారు.


ఒంగోలు గాంధీరోడ్డు గ్రామచావిడి వద్ద నరకాసురవధ పౌరాణిక పద్య నాటక ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు


పీవీఆర్ గ్రౌండ్‌లోని బాణసంచా దుకాణాల వద్ద టపాసులు కొనుగోలు చేస్తున్న ప్రజలు



బాణసంచా కాలుస్తున్న యువతులు

భక్తిశ్రద్ధలతో ఆకాశదీపం

ఒంగోలు మెట్రో: కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా సోమవారం ప్రదోషకాలంలో స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఆకాశదీపం వెలిగించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.రజనీకుమారి, సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, పుచ్చకాయల గోవర్ధనరెడ్డి దంపతులు, ఈమని మదన్‌మోహన్, తోటకూర శ్రీకాంత్, అర్చకస్వాములు శంకరమంచి ప్రసాదశాస్త్రి, శంకరమంచి రామకృష్ణ పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీప దర్శనం చేసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి అర్చకస్వామి ఆశీర్వచనం తీసుకున్నారు.


ధ్వజ స్తంభానికి ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న అర్చకులు, భక్తులు

పాఠశాలకు నెహ్రూ చిత్రపటం బహూకరణ


నెహ్రూ చిత్రపటాన్ని బహూకరిస్తున్న కోటేశ్వరరావు

కొత్తపట్నం: నేడు భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సీహెచ్ కోటేశ్వరరావు నెహ్రూ చిత్రపటాన్ని బహుకరించారు. పెన్సిల్‌తో నెహ్రూ బొమ్మ గీచి రంగులు దిద్దినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

ఒంగోలు రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలిచిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ, సర్పంచ్ మురళి, ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మదన్‌మోహన్, ఆదిశేషయ్య, మండల కన్వీనర్ చుంచు రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఉలిచి గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి పథకాల జాబితాతో కూడిన ఫ్లెక్సీ ప్రదర్శించారు.

త్రోవగుంట ఎస్సీకాలనీలో...

త్రోవగుంట ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు నగర 14వ డివిజన్ వైఎస్సార్ సీపీ కన్వీనర్ రాయపాటి అంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. స్థానిక కార్పొరేటర్ కోటపూడి సామ్రాజ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు సాంబయ్య, గోపి, కె.ప్రభాకర్‌రావు, జలీల్, నగర, త్రోవగుంట ఎస్సీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీకాలనీలో జరిగిన అభివృద్ధి పనులు, పథకాల లబ్ధిదారుల జాబితా, వివిధ పథకాలకు ఖర్చు చేసిన మొత్తం నిధుల గురించి వివరించారు. రాయపాటి అంకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. బాలినేని ఆదేశాల మేరకు గ్రామంలో నిద్ర కార్యక్రమంలో భాగంగా త్రోవగుంట ఎస్సీకాలనీలో రాయపాటి అంకయ్య నిద్రించారు.


వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న రాయపాటి అంకయ్య, నాయకులు

బూచేపల్లిని కలిసిన పద్మశాలీయులు


బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డితో పద్మశాలీయులు

చీమకుర్తి: జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిని చీమకుర్తిలోని వారి నివాసంలో శనివారం రాత్రి పద్మశాలీయులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గోపురపు రాజ్యలక్ష్మి, గోపరపు చంద్ర ఆధ్వర్యంలో పద్మశాలీయుల సంఘ నాయకులు కలిశారు. ఈ నెల 16న చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకు రిజర్వేషన్ చేసిన మీదట బీసీ సామాజిక వర్గానికి చెందిన రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు.

డబుల్ రోడ్డు నిర్మాణానికి రేపు శంకుస్థాపన

కొత్తపట్నం: డబుల్ రోడ్డు నిర్మాణానికి ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేస్తారని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు నుంచి కె.పల్లెపాలెం వరకు డబుల్ రోడ్డు నిర్మించేందుకు రూ.2.75 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. టెండర్లు కూడా పూర్తయ్యాయని చెప్పారు. కరోనా కారణంగా కొంత జాప్యం జరిగిందని, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మార్కెట్ యార్డు నుంచి బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు డబుల్ లైన్ తారు రోడ్డు, అక్కడి నుంచి 500 మీటర్లు డబుల్ సిమెంట్ రోడ్డు, అక్కడి నుంచి డబుల్ తారు రోడ్డు, అక్కడి నుంచి కె.పల్లెపాలెం గ్రామంలో 200 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మించనున్నట్లు వివరించారు. 7 మీటర్ల వెడల్పుతో కూడిన రోడ్డు వేస్తామన్నారు. రోడ్డు వేయడానికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.









నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మద్దిపాడు: మండలంలోని మద్దిపాడు, ఏడుగుండ్లపాడు శాఖా గ్రంథాలయాల్లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథ పాలకులు వసుంధరాదేవి, వి.రోహిణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

ఐ.ఏ నెం.2067/2023ఇన్ ఏఎస్ నెం. -2023

షేక్. మొహమ్మద్ హనీఫ్, తండ్రి:- ఇమామ్ సాహెబ్, ముస్లిం, టైలర్, డోర్ నెం.17-25-756, 2వ లైను, ఇస్లాంపేట, ఒంగోలు ...పిటీషనర్/వాది/అప్పీలెంట్

వర్సస్

1. షేక్.అబ్దుల్ రహమాన్, తండ్రి:- షేక్. రహంతుల్లా, ముస్లిం, టైలర్, ఈతముక్కల గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశంజిల్లా.
2. పఠాన్ బేబీమూన్, భర్తపఠాన్ షేక్ ఖాన్, ముస్లిం, హౌస్ వైఫ్, నియర్ మక్కామసీద్, 1వ లైను, ఇస్లాంపేట, ఒంగోలు
3. షేక్.సిలార్, భర్త:- లేట్ అబ్దుల్ రహమాన్, ముస్లిం, నియర్ ఓల్డ్ జయలక్ష్మి హాల్ (బివియన్ హాల్) తంగెళ్ళ ఖాసిం స్ట్రీట్, ఒంగోలు ... రెస్పాండెంట్స్/ప్రతివాది/డిఫెండెంట్స్

పై నంబరు అప్పీలులో పిటీషనర్ అయిన షేక్.మహమ్మద్ హనీఫ్ గారు రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్ పైన పై కోర్టు నందు లోగా ఓయస్ నెం.637/14 నంబరున ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు వారి కోర్టు నందు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి డిక్లరేషన్ మరియు వగైరా పరిహారములను కోరగా తేది.16-09-2022న కంటెస్ట్ మీద డిస్మిస్ చేయటం జరిగినది. సదరు డిక్రీ జడ్జిమెంటుల పైన పిటీషనర్/ అప్పీలెంట్/వాది పై నంబరు పైన సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టు పిటీషన్‌తో పాటు అప్పీలును దాఖలు చేయటం జరిగినది. సదరు అప్పీలు నందు రెస్పాండెంట్స్‌కు దయగల కోర్టు వారు నోటీసుల ద్వారా సదరు పిటీషన్ ను తేది.17-11-2023కు వాయిదా వేసినారు.

ఈ మధ్యకాలంలో ఈ విషయములు తెలుసుకున్న ప్రతివాదులు/రెస్పాండెంట్స్ షెడ్యూలు దాఖలా స్థలమును ఇతరులకు లాలూచీగా అమ్మచూపవలెనని ప్రయత్నములు చేయుచున్నట్లు పిటీషనరుకు తెలియవచ్చినది.

కావున ఈ నోటీసు పూర్వకంగా ప్రతివాదులు/రెస్పాండెంట్స్కు మరియు వారి సంబంధీకులకు తెలియజేయుట ఏమనగా ఎవ్వరైనా సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని లాలూచీగా గానీ లేదా రహస్యముగా గానీ విక్రయములు పొందిన యెడల ఆస్తి వారిపైన నా క్లయింటు సంబంధిత న్యాయస్థానం నందు తగు పరిహారములు కొరకు వారిపైన కూడా చట్టపరమైన చర్యలు జరిపించగలదని ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ ఇలాకా, ఈతముక్కల గ్రామం ఈతముక్కల గ్రామ కంఠం సర్వే నెం.782లో య.0.9 174 సెంట్ల విస్తీర్ణం గల ఇంటి స్థలమునకు హద్దులు తూర్పు: మోటుమాల రోడ్డు, దక్షిణం: చలువాది హనుమాన్‌జీ స్థలం, పడమర: ఉరు సుబ్రమణ్యం - గారి ఇంటి స్థలం, ఉత్తరం : శ్రీ కోనేశ్వరస్వామి గుడికి పోవు రోడ్డు, ఈ హద్దులలో ఖాళీ స్థలం, పాత పెంకుటిల్లు మరియు రేకుల ఇల్లు

ఒంగోలు, యస్.యస్.చక్రవర్తి, అడ్వకేట్, గొడుగుపాలెం, ఒంగోలు.

తేది : 12-11-2023 సెల్ : 9440337776.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, షష్టి పూర్తి, వివాహ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

ఒంగోలు డివిజన్

9010224456 90103 57744

90102 02762 90102 02856

Office mail : sakshiongads@gmail.com

జగనన్న ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవలు

నాగులుప్పలపాడు: పేద ప్రజలకు నిత్యం తోడుగా ఉండే జగనన్న ఆలోచనలకు అనుగుణంగానే తాము కూడా నిత్యం పేదలు, వృద్ధులకు అండగా ఉండాలని భావించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు తెలిపారు. జగనన్న ఫౌండేషన్ తరఫున సోమవారం ముప్పాళ్ల గ్రామంలో వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వారా వీర్రాజు మాట్లాడుతూ జగనన్న ఫౌండేషన్ ద్వారా బాలినేని ఆశీసులతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మండలంలోని ప్రజలకు అవసరమైన సహకారం అందించడానికి ఫౌండేషన్ ద్వారా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వై ఏపీ నీడ్స్ కార్యక్రమం అనేది చాలా మంచిదని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్నే ఎందుకు కావాలని ప్రతిఒక్కరూ ఆలోచించాలని అన్నారు. ముందుగా గ్రామంలోని కూడలిలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జెట్టి శ్రీనివాసరావు, గోపిరెడ్డి, పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వారా వీర్రాజు

అనాథ పిల్లలకు చేయూత

ఒంగోలు సెంట్రల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక బాలికా సదన్‌లోని అనాథ పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, స్వీట్లు అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరాములురెడ్డి అధ్యక్షత వహించిన సభలో రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రకాశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులు అనాథలమనే భావన లేకుండా అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థితికి చేరిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరిన తర్వాత సమాజ సేవ చేయాలని సూచించారు. లయన్స్ కార్యదర్శి నోబుల్ లైయన్స్ పెద్దలు రాఘవ, నరసింహారావు అయినాబత్తిన, అడుసుమల్లి వెంకటరావు, కోసూరి శ్రీదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డు వద్ద గల ప్రభుత్వ బధిరుల పాఠశాలలో లయన్స్ క్లబ్ సభ్యులు దీపావళి వేడుకలు నిర్వహించారు. గత 25 ఏళ్లుగా లయన్స్ క్లబ్ సభ్యులు బధిరుల పాఠశాలలో దీపావళి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


బాలికా సదన్‌లో పిల్లలకు బ్యాగ్‌లు, స్వీట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

దీపం అంటే జ్ఞానానికి మార్గం

- బుద్ధ దీపావళి నిర్వహించిన బీటీఏ నాయకులు

ఒంగోలు సెంట్రల్: దీపం అంటే జ్ఞానానికి సంకేతమనే విషయాన్ని జ్ఞానవంతుడైన బుద్ధుడు ప్రపంచానికి తెలియజేసి తిరిగి తన ప్రాంతానికి వెళ్లిన సందర్భంలో దీపాలు వెలిగించి ఆయనకు ఘన స్వాగతం పలికారని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జాతీయ గౌరవాధ్యక్షుడు జై భీమ్ నాగేశ్వరరావు తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం బుద్ధ దీపావళి వేడుకలు నిర్వహించారు. సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకటరావు మాట్లాడుతూ భారత దేశంలో పుట్టిన బౌద్ధం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని, ఇది మన గొప్పతనమని అన్నారు. భారతదేశంలో బౌద్ధాన్ని ఐదు లక్షల మంది స్వీకరించారని వక్తలు తెలిపారు. బౌద్ధానికి పునర్జీవం పోసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు బత్తుల నాగేంద్రవదన్, ఇండియన్ లేబర్ పార్టీ నాయకుడు సుందరం, బీటీఏ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు మద్దిరాల శరత్, పాటేటి సువర్ణబాబు, నాయకులు వెలుగొండయ్య, కృపాజయం, చంద్రశేఖర్‌రావు, కోటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ప్రసాదరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బుద్ధ దీపావళిలో పాల్గొన్న బీటీఏ నాయకులు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మాగుంట యూత్ ఫోర్స్ ప్రతినిధులు

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు, వైఎస్సార్ సీపీ యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి యూత్ ఫోర్స్ ప్రతినిధులు మోటుపల్లి కిషోర్, మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమరాజుపల్లి గిరిజనకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రిజ్వానా, న్యాయ సేవా సహాయకుడు వెంకటేశ్వర్లు, మాగుంట రాఘవరెడ్డి యూత్ ఫోర్స్ సభ్యులు గోకులకృష్ణ, మిరియం శ్రీకాంత్, నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు సెంట్రల్: ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి పరిష్కరించాలని ఏపీ టీచర్స్ గిల్డ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరావు, ప్రభాకరరెడ్డి కోరారు. ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే తెలుగు, హిందీ గ్రేడ్-2 పండిట్, పీఈటీలకు గ్రేడ్-1 స్కేల్ మంజూరు చేయాలని, ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.

రేపు సంతనూతలపాడు మండల సమావేశం

చీమకుర్తి: సంతనూతలపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 15వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కే రాఘవేంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బీ విజయ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ ఒక ప్రకటనలో కోరారు.

అమెరికాలో పూజల్లో పాల్గొన్న శ్రీగిరి ఆలయ ప్రతినిధి

ఒంగోలుమెట్రో: కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ అమెరికాలో నిర్వహించిన పూజల్లో ఒంగోలు శ్రీగిరి దేవస్థానం నుంచి ప్రత్యేక ప్రతినిధిగా ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ పాల్గొన్నారు. దీపావళిని పురస్కరించుకుని లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శశిభూషణ్ ఆధ్వర్యంలో అమెరికాలోని షాంగ్రీలా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.